రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం రెడ్ షర్ట్ వాలంటీర్లు

జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- ఓర్వకల్ లో పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశాలు
- పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ
- గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష
- ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల ప్రదర్శన

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఏర్పాటుకు అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదివారం కర్నూలు పోలీస్ పరేడ్ మైదానంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష, అడిషనల్ ఎస్‌పి హుస్సేన్ పీరా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు విజన్ 2047 రూపొందించామని అన్నారు. ఈ ప్రణాళిక అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓర్వకల్లులో 1200 ఎకరాల్లో వెహికల్ పార్క్, 900 ఎకరాల్లో ఫార్మా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు సంస్థలు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. 300 ఎకరాల్లో డ్రోన్ హబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. విద్యార్థులకు వర్చువల్ తరగతులను నిర్వహించేందుకు ఇక్కడ స్టూడియోను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన: జిల్లాలోని 13 ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాల ప్రదర్శనలో పరేడ్‌లో నిర్వహించారు. విద్యాశాఖ శకటం ప్రథమ స్థానంలో, వ్యవసాయ రెవెన్యూ శాఖ శకటాలు ద్వితీయ స్థానంలో, డ్వామా వైద్యారోగ్య శాఖలకు శకటాలు తృతీయ స్థానంలో నిలిచాయి.

ఎగ్జిబిషన్ స్టాళ్ల పరిశీలన : ప్రభుత్వ శాఖల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, జెసి డాక్టర్ బి.నవ్య, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి పరిశీలన చేశారు. సర్వశిక్షఅభిమాన్, విద్యాశాఖ, తూనికలు కొలతలు, సివిల్‌ప్లయ్, డ్వామా మహిళాశిషు సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు తదితర ఎగ్జిబిషన్ స్టాళ్ల వద్ద ఉన్న వారిని పరిచయం చేసుకుని ప్రతీది ప్రజలకు అర్థమయ్యే పద్ధతిలో శాస్త్రీయంగా అర్థమయ్యేలా చెప్పాలన్నారు. అవసరమైతే షార్టువీడియోలు తీసి ప్రచారం చేయాలని సూచించారు.

జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జెసి డాక్టర్ నవ్య, ఇన్‌ఛార్జి ఎస్‌పి

విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శన: జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి... కేశవరెడ్డి కాన్సెప్ట్ స్కూల్, శ్రీ లక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్, కెజిబివి దేవనకొండ, ఎథీనా స్కూల్, కెజిబివి కృష్ణగిరి చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ ఎస్పీలు చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

అధికారులకు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు: జిల్లాలోని ఉత్తమ సేవలు అందించిన పలువురు శాఖలకు చెందిన అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల బాపిరెడ్డి, కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

సివిల్ సప్లయ్ స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

వికలాంగుకు ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్

స్వాతంత్ర సమరయోధులును సన్మానిస్తున్న కలెక్టర్

కలెక్టర్ నుండి ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఇఒ శ్యామూల్ పాల్

ఆదోని సబ్ కలెక్టర్

కమిషనర్ రవీంద్రబాబు

సమాచార శాఖ డిడి జయమ్మ

ప్రథమ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో: కర్నూలు డిసిసి కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని డిసిసి అధ్యక్షుడు పి.మురళీకృష్ణ ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ విశ్వవిద్యాలయంలో: రాయలసీమ విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె.నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడు, ప్రిన్సిపల్ సివి కృష్ణారెడ్డి నరసింహులు, హరిప్రసాద్‌రెడ్డి, ప్రొఫెసర్లు, వెంకటేశ్వర్లు, సుందరానందపుచ్చా, విశ్వనాథ్‌రెడ్డి, నాన్ టీచింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ వర్సిటీలో: క్లస్టర్ యూనివర్సిటీలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని విసి సాయి గోపాల్ ఎగురవేసి గౌరవ వందనం చేశారు.రిజిస్ట్రార్ కట్టవెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ వివి సుబ్రహ్మణ్య కుమార్, ఇందిరా శాంతి , అకాడమిక్ అఫైర్స్ డీన్ అక్తర్ భాను, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటి డిఎంలో: నగర శివారులలోని జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న ట్రిపుల్ ఐటి డిఎం విద్యా సంస్థలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. జాతీయ పతాకాన్ని డైరెక్టర్ గురుమూర్తి ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు రక్తదానం చేశారు.

ఉర్దూ యూనివర్సిటీలో : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పిఎస్‌షావలి ఖాన్ జాతీయ జెండాను ఎగుర వేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మహబూబ్‌బాషా, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ పాల్ కృపాకర్, డాక్టర్ ఎస్‌ఎస్‌ఎం. హుస్సేని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రిడ్జ్ పాఠశాలలో : స్థానిక లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల సిఇఒ గోపీనాథ్ కో సిఇఒ సౌమ్య గోపీనాథ్ , పాఠశాల డీన్ రాజేంద్రన్ , ప్రిన్సిపల్ రాజ్‌కమల్‌తో కలిసి జెండాను ఎగురవేశారు. దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో : కర్నూలులోని బి- క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యాపార, సామాజిక సేవా కార్యకర్తలు ఎం.ప్రేమ్ కుమార్, రాయపాటి శ్రీనివాస్ రాజ్యాంగ విశిష్టతను వివరించారు. కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, రామకృష్ణ, మల్లికార్జున, విజయశేఖర్, కృష్ణ మోహన్ ,జబీన్ అక్తర్, సోమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్సిటీలో,

మైపర్ కాలేజీలో

జిల్లా పరిషత్ కార్యాలయంలో సిఇఒ, జడ్‌పి చైర్మన్

కర్నూలు మెడికల్ కాలేజీలో

కెవిసుబ్బారెడ్డి కాలేజీలో

ఒకేషనల్ కాలేజీలో

భారత రాజ్యాంగం పవిత్ర గ్రంధం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు పవిత్ర గ్రంథం లాంటిదని నగరపాలక మేయర్ బివై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక కార్యాలయ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్, స్వాతంత్ర్య సమర యోధులు మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, చిత్రపటాలకు నివాళ్లు అర్పించారు. మేయర్, కమిషనర్, విభాగాధిపతులు మాట్లాడుతూ పాలకులైన, అధికారులైన తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించిన నాడే రాజ్యాంగ నిర్మాతకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవ అందిస్తున్న ఉద్యోగులు,సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఇ.రాజశేఖర్, ఆర్ఒలు జునైద్, ఇశ్రాయేలు, ఎవి.రమేష్‌బాబు, కార్మికులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు నివాళ్లు అర్పిస్తున్న కమిషనర్, మేయర్

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- రెడ్‌షర్ట్ వాలంటీర్ల ప్రదర్శనలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

భారత గణతంత్ర డైమండ్‌జూబ్లీ ఉత్సవాలను ముగించుకొని 76వ రిపబ్లిక్ వేడుకలకు వెళుతున్న సందర్భంగా సిపిఎం కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ నుండి రాజ్‌విహార్, పెద్ద పార్కు, పాత కంట్రోల్ రూమ్, కొండారెడ్డి బురుజు మీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు రెడ్‌షర్ట్ వాలంటీర్లు ప్రదర్శన చేశారు. జాతీయ జెండాలను చేతపట్టుకొని భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం.. హక్కులను కాపాడుకుంటాం, అంబేద్కర్ ను అవమానించిన అమిత్‌షా క్షమాపణ చెప్పాలి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామంటూ పెద్దపెట్టున నినదించారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, నారాయణ, రాముడు, అంజిబాబు, ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్, నగేష్, విజయ్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయిబాబా, సుధాకరప్ప, నరసింహులు, ప్రభాకర్, షరీఫ్, రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్, జిల్లా నాయకులు రాఘవేంద్ర, అబ్దుల్లా, రంగప్ప, కృష్ణ, షేక్షావలి, ఎల్లాగువేరా, నగర నాయకులు చక్రపాణి, భాస్కర్, శంకర్, నోమేశ్వరి మరో 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

(పూర్తి వివరాలు మెయిన్ పేజీలో..)

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ

రైతు, కార్మిక వ్యతిరేక మోడీ

- ట్రాక్టర్, వాహనాలతో భారీ నిరసన ప్రదర్శన - కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు, కార్మికులకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలపై రైతు కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. రిపబ్లిక్ డేను పురస్కరించుకొని రైతు కార్మిక సంఘాలు దేశవ్యాప్త పిలుపులో భాగంగా కర్నూల్ నగరంలో అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్, ఆటో, బైక్ ఇతర వాహనాల ర్యాలీని చేపట్టాయి. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘాల నాయకులు ఎ.కృష్ణ ,శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు.

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం ఏడాదిపాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా రైతులు పండించిన పంటకు మద్దతు ధర రైతు రుణ మాఫీ, మోటార్లకు మీటర్లు పెట్టబోమని హామీని నిలబెట్టుకోవడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిం దన్నారు. రైతులు అతివృష్టి అనావృష్టి వల్ల తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కాకుండా బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల కోసం మోడీ పని చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర అమలు చేయడం, రైతులపై ఉన్న అన్ని రకాల అప్పులు మాఫీ చేయడం ,రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాల ఉద్యమం విరవించుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను, సందర్భంగా 750 మంది (రైతులు) అమరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు నుండి కార్మికులు అనేక రూపాల్లో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను వెట్టిచాకిరి చేయించి కార్పొరేట్ వ్యక్తులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు చేపడు తున్నారని విమర్శించారు. జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వెనకబడ్డ రాయలసీను విస్మరించి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రాయలసీమను కరువు బారి నుండి శాశ్వతంగా కాపాడాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని చెప్పారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అనంద్‌బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, మైనారిటీలపై దాడులు దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని నివారిం చడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. నాగన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్, రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి చేతివృత్తు దారుల సంఘం జిల్లా కన్వీనర్ గురు శేఖర్ మాట్లాడారు. ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా రైతు కార్మిక సంఘం నాయకులు గోపాల్, మహిళా సంఘం నాయ కులు రబియా, సిఐటియు నాయకులు విజయ్, మైమూద్, ప్రభాకర్, నరసింహులు, రాజశేఖర్, సాయిబాబా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ట్రాక్టర్లు, ఆటోలు, బైక్‌లు

నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

నిరంకుశ శక్తుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నిరంకుశ ఆధిపత్య విభజన శక్తుల నుండి భారత పౌరులు అందరూ ఐక్యంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేషనల్ లాయర్ ఫోరం ఫర్‌సోషల్ జస్టిస్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది వై .జయరాజు అన్నారు. ఆదివారం కర్నూలు అంబేద్కర్ విగ్రహం సర్కిల్ పాత బస్టాండ్ సమీపంలోని కర్నూలులో నేషనల్ లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ లీడర్స్ ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వై.జయరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాయకులందరూ భారత రాజ్యాంగ పితామహుడు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వై.జయరాజు రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. మతపరమైన మెజారిటీ నిరంకుశ ఆధిపత్య విభజన శక్తుల నుండి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని, గణతంత్ర దినోత్సవాన్ని ఒక ఆచారంగా లేదా లాంఛనంగా పాటించకూడదని ఆయన అన్నారు. లాయర్స్ ఫోరం నాయకులు ఎ.మాదన్న, నిత్యజీవరాజు, జాన్‌బాబు, నాగప్ప, మహావిష్ణు, రాంపుల్లయ్య, కష్ణ, అయ్యస్వామి, రాజేష్, మహేశ్, దళిత, మైనార్టీ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న జయరాజు తదివతరులు

రైతులకు ఇచ్చిన మాట తప్పిన మోడీ

రైతు కార్మిక సంఘాల ట్రాక్టర్, ఆటో, బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి-ఆదోని

ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతన్నకు గిట్టుబాటు ధర కల్పించడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశులు విమర్శించారు. రైతు సంఘాల ఆందోళన దిగివచ్చిన మోడీ గతంలో ఇచ్చిన హామీలను మరచి తుంగలో తొక్కుతున్నారని ఆయనకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతు , కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం ఆదోనిలో కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి కొత్త బస్టాండ్ వరకు ట్రాక్టర్లు స్కూటర్లతో రైతులు, కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రైతు, కార్మిక , ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు సబ్సిడీ ఇస్తూ వారి కొమ్ము కాస్తున్న విధానాలను తిప్పి కొట్టలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ చట్టానికి సవరణలు చేసి నేషనల్ ఫ్రేంవర్క్ విధానం పేరుతో మార్కెట్లను , కో ఆపరేటివ్ వ్యవసాయం పేరుతో భూములను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలుకు కనీస మద్దతు ధర చట్టం స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు కల్పించాలని పోరాడుతూనే ఉన్నారన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని, రూ 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని, పంటల సమగ్ర బీమా పథకం అమలు చేయాలని, రైతు సంఘాలు కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో పోరాడుతున్నపుడు కేంద్రప్రభుత్వం రైతు సంఘాలకు హామీ ఇచ్చి తిరిగి దొడ్డిదారిన మూడు నల్ల వ్యవసాయ చట్టాల అమలుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుండి అమలు చేసి కార్మికులను కార్పొరేట్లుకు కట్టు బానిసలు గా చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్మిక, రైతు విధానాలు మార్చుకొనే వరకు కార్మిక కర్షక ఐక్య పోరాటాలు కొనసాగుతాయన్నారు. రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, రైతు సంఘం జిల్లా నాయకులు గోపాల్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఈరన్న, మహానందరెడ్డి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు ,పట్టణ కార్యదర్శి ఎంకన్న రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య. హనుమంతు ఐ ఎఫ్ టీయు నాయకులు యెంకప్ప సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాల్, మహిళ సంఘం నాయకురాలు మణెమ్మ, సిఐటియు నాయకులు లక్ష్మణ్, తిప్పన్న, నారాయణస్వామి, వీరారెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు ఈరన్న, అయ్యప్ప, వెంకటేశ్వర్లు ఈరన్న వ్యవసాయకర్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, జిల్లా నాయకులు రామాంజినేయులు, ఎఐటియుసి నాయకులు షేక్షవాలి, ఉసేన్ డివైఎఫ్ఐ నాయకులూ ఉచ్చిరప్ప చిరంజీవి, ఎఐవైఎఫ్ నాయకులు లింగప్ప తదితరులు వున్నారు.

నిరసనలో మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - దేవనకొండ

కార్మిక వర్గంతా ఐక్యంగా తమ సమస్యలపై ఉద్యమించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఐక్య పోరటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీర శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం దేవనకొండ మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఐటియు జెండా ఆవిష్కరణ సందర్భంగా అరుణ పతాకాన్ని వారు ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయని కార్పొరేట్ల సేవలో ప్రభుత్వాలు తరిస్తూ కార్మికులకు, రైతులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి, వెంకటేశ, తిప్పన్న, గోపాల్, పాండు, విశ్వనాత్, మస్తాన్, సిఐటియు మండల అధ్యక్షులు పాండు, ఉపాధ్యక్షులు ఇనాయతుల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యూసుఫ్ భాష, సిఐటియు మండల నాయకులు రమేష్, బలరాముడు, రాముడు, రంగడు, సుధాకర్, రవీంద్ర పాల్గొన్నారు.

జెండాను ఎగురవేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

చైర్మన్ గిరి బీబిఫాతిమాకు ఇవ్వాలి

ప్రజాశక్తి-ఆదోని

ఆత్మ మాజీ చైర్మన్ సాంబగల్ ఫక్రుద్దిన్ భార్య బీబీ ఫాతిమాకు చైర్మన్ పదవి ఇవ్వాలని బిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. ఆదోని డివిజన్ బిసి ఫెడరేషన్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పి. షేక్ శావలి(రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో) అధ్యక్షతన హోటల్ బీమాస్ రెసిడెన్సి ఫంక్షన్ హాలులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మాట్లాడుతూ ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ రిజర్వేషన్లో భాగంగా ముస్లిం మైనార్టీ(బిసి) లకు ఇవ్వడం స్వాగతిస్తున్నమన్నారు. టిడిపిలోనే ఉన్న మైనార్టీ బిసి సీనియర్ నాయకులు పి.ఫక్రుద్దీన్ భార్య బీబి ఫాతిమాకు కేటాయించాలని బిసి ఫెడరేషన్ తరపున కోరారు. పక్రుద్దీన్(దూదేకుల) టిడిపి స్థాపించినప్పటినుంచి ఒకే పార్టీలో ఉంటూ 40 సంవత్సరాలుగా ఆయనకు ఇచ్చిన బాధ్యతలు సంపూర్ణంగా నిర్వర్తించిన వ్యక్తి అన్నారు. ఆయన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని గుర్తింపు ఇవ్వాలన్నారు. డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కత్తి హనుమంతరావు, ధనాపురం శేషన్న, డివిజన్ లీగల్ అడ్వైజర్స్ సి.ఆనంద్ (అడ్వకేట్,) వి.ఉరుకుందు (అడ్వకేట్ (ఎమ్మిగనూరు), గౌరవ సలహాదారులు దేవిశెట్టి ప్రకాష్, బిసి నాయకులు బి.రాముడు ఎం.వీరభద్రప్ప, కె.సతీష్ ఆచారి, హెచ్ సతీష్ ఆచారి, మరాఠీ వెంకటేశ్వర్లు, నల్లారెడ్డి, రామలింగప్ప, కె.రంగస్వామి, రామకృష్ణ, చిన్న ఈరప్ప, ఇస్విషేక్ షావలి ఉరుకుంద గౌడ్ తొన్నే తాయప్ప, బెస్త ప్రకాష్, కత్తి ప్రసాద్, దీపక్ కుమార్, సలకలకొండ ఆనంద్ ఉన్నారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎఎస్ఐ జాన్సన్‌బాబు

ఎఎస్ఐ జాన్సన్‌బాబుకు పురస్కారం

ప్రజాశక్తి - ఆదోని : రిపబ్లిక్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషతో కమెండేషన్ సర్టిఫికెట్ అందు కుందుకున్నట్లు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాన్సన్ బాబు ఆదివారం తెలిపారు. జాన్సన్ బాబు వీధుల పట్ల నిజాయితీగా వ్యవహరిస్తారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కొనియాడారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

గనంగా గణతంత్ర వేడుకలు

మువ్వన్నెల రెపరెపలు

- గణతంత్ర వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని డివిజన్ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పోలీసుల వందనం స్వీకరించారు అంతకు ముందు పతాకావిష్కరణ చేసి జాతీయ జెండాకు వందనం గావించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి కె.వసుంధర, తహశీల్దార్ శివ రాముడు, ఉప తహశీల్దారు గుండాల నాయక్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. త్వరలోనే సూపర్ సిక్స్‌లో భాగంగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు రామభీమ్ నాయుడు, మాజీ సర్పంచ్ మాధవ్, నాయకులు పాల్గొన్నారు.

చిప్పగిరి : చిప్పగిరి సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బి విరుపాక్షి జెండా ఎగరవేసి శాంతికి చిహ్నమైన పావురమును ఎగరవేశారు. జెండా ఎగురవేసిన వారిలో స్థానిక సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఎంపిటిసి రజిని ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ఎలా వచ్చింది, మన జాతీయ నాయకులు ఎలా కష్టపడ్డారు అనే వాస్తవాలను విద్యార్థులు అందరూ కూడా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అందరికీ సమానత్వం స్వేచ్ఛ ఉండడంతో ఈ రోజున మనందరం కూడా ప్రజాస్వామ్య దేశంలో ఇంత స్వేచ్ఛంగా ప్రజా స్వామ్యబద్ధంగా జీవించగలుగుతున్నామన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షిని పాఠశాల సిబ్బంది పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ గుక్క నాగరాజు, హెచ్ఎం లతీఫ్ పాల్గొన్నారు. చిప్పగిరి మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత, ఎంపీడీవో అల్లా బకాష్ ఎంఈఓ సావిత్రమ్మ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇజాద్ అహ్మద్, కెజిబివిలో ప్రిన్సిపల్ సౌజన్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్ కుమార్, విజయ విట్టల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ యూసుఫ్ జెండా ఎగురవేశారు. చిప్పగిరిపాఠశాలలో చదువుకున్న బంగారుషాపు సత్యన్న పాఠశాల సిబ్బందికి పోడియంను బహూకరించారు.

నందవరం : గ్రామంలో ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో టిడిపి మండల నాయకులు గురురాజ్ దేశాయ్ జెండా ఆవిష్కరణ చేశారు.

తుగ్గలి : తుగ్గలి సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గణతంత్ర వేడుకల్లో హెచ్ఎం బాబురావు, పీఈటి చందు నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ రంగస్వామి, ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎర్ర నాగప్ప, ఎంపీడీవో విశ్వ మోహన్, ఏపీవో హేమ సుందర్, రాంబ్రహ్మం జెండా ఎగుర వేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.రమాదేవి, డిటి నాగరాజు, పోలీస్ స్టేషన్‌లో సిఐ పులిశేఖర్ పాల్గొన్నారు.

మంత్రాలయం : టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్ రామకృష్ణారెడ్డి మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా చెట్నిహల్లి గ్రామంలో టీడీపీ నాయకులు చేపల నాగేష్, సర్పంచ్ అంజి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవి, పోలీసు స్టేషన్లో సిఐ రామాంజులు, పంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహణ అధికారి నాగరాజు సర్పంచ్ భీమయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శోభారాణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హంపయ్య , చైర్మన్ నరసింహులు, యంపియూపి పాఠశాలలో పాఠశాల చైర్మన్ గనెకంటి గురురాజ, యంపిపి పాఠశాలలో చైర్మన్ చిట్టెమ్మ, వైస్ చైర్మన్ వనికే నాగరాజు, మంచాల సొసైటీ లో ఖాజాహుసేన్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఎస్ఐ చర్చ్ సంఘ పెద్దలు జండాను ఎగురవేశారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్

ఆస్పరిలో అంబేద్కర్, గాంధీలకు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

చిప్పగిరిలో శాంతికపోతాన్ని ఎగురవేసిన అలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

చిప్పగిరిలో

నందవరంలో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్నగురురాజ్ దేశాయ్

బనవాసి నవోదయాలో

ప్రజాశక్తి-ఎమ్మిగనూర్ రూరల్

బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జవహర్ నవోదయ ప్రిన్సిపల్ ఇ.పద్మావతి జెండా ఎగురవేశారు. తదనంతరం ప్రిన్సిపల్ ఇ.పద్మావతి, అధ్యాపకులు మాట్లాడుతూ భారతదేశ గొప్పతన్నాని, దేశ పురోగతి విజయాలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఫండమెంటల్ రైట్స్ గురించి, విద్యార్థులభాద్యతను వివరించారు. నవోదయంలో చక్కటి విద్యతో పాటు ఎక్స్ట్రా కరికులం ఆక్టివిటీస్ టాయ్‌బేస్డ్, ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామన్నారను. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఎన్‌సిసి విద్యార్థులు పిరమిడ్ ప్రదర్శన ప్రత్యకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రంలో వైస్ ప్రిన్సిపాల్ కె. చందిరన్, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రేయాన్‌పై మువ్వన్నెల జెండా

- అబ్బురపరుస్తున్న చిన్నారి సూక్ష్మ కళాకృతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మండలం అలసందగుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.స్వప్న కళాకృతి అబ్బురపరుస్తోంది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రేయాన్‌పై అర అంగుళం కలిగిన అతిచిన్న సూక్ష్మ కళాకృతిలో జాతీయ పతాకాన్ని రూపొందించింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర ప్రత్యేక శిక్షణతో ఈ సూక్ష్మ కళాకృతిని తయారు చేసినట్టు విద్యార్థిని తెలిపింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి విద్యార్థి పి.స్వప్నని, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీరను ప్రత్యేకంగా అభినందించారు.

దస్తగిరి స్వామి దర్గాలో టెంకాయల వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో శ్రీ దస్తగిరి స్వామి 269వ ఉరుసు సందర్భంగా టెంకాయలు అమ్ముకోవడానికి ఆదివారం దర్గా పూజారులు ముని మనుమలు, కమిటీ మెంబర్లు వెంకట్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నర్సిరెడ్డి, వడ్ల వెంకటరామయ్య అధ్వర్యంలో వేలం నిర్వహించారు. వేలం పాటలో ఐదు మంది పాటదారులు పాల్గొనగా ములుగుందం గ్రామానికి చెందిన పంచర్ షాపు దస్తగిరి రూ.1.70 లక్షలకు దక్కించుకున్నాడు. ఫిబ్రవరి 14న గంధం, 15న ఉరుసు, 16న జియారత్ జరుగుతుందన్నారు. గ్రామ పెద్దలు మనోహర్ రెడ్డి, చిన్నయప్ప, షేక్షావలి, నరసింహులు, రవి, హనుమంతు, కొండప్ప, అంజినయ్య పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

- ఎపిఎం నాగార్జున

ప్రజాశక్తి - చిప్పగిరి

విధులలో మంచి ప్రతిభ కనిపరిచిన నేపథ్యంలో ప్రభుత్వం గుర్తించి ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించి జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం తీసుకోవడంతో ఎంతో ఆనందంగా ఉందని ఉత్తమ పురస్కారం గ్రహీత చిప్పగిరి మండల ఏపీఎం నాగార్జున తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చిప్పగిరి మండలంలో వెలుగు శాఖలో నిర్వర్తించే విధులలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాలోనే మొదటి స్థానం వచ్చేలా కృషి చేసినందుకు తనకు ఉత్తమ పురస్కారం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. విధులలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు

కర్నూలులో ఫిల్మ్ ఛాంబర్ ఏర్పాటు

అన్ని వసతులు కలిగిన కేంద్రంగా కర్నూలు

ఎపి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపక చైర్మన్ టిజి.వెంకటేష్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : ఎపి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను కర్నూలులో స్థాపించామని కర్నూలు లో సినిమా రంగానికి సంబంధించిన అన్ని వసతులు ఉన్నాయని ఎపి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపక చైర్మన్ టిజి. వెంకటేష్ అన్నారు. ఆదివారం మౌర్య ఇన్‌హోటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమిళనాడు సినిమాలకు పుట్టినిల్లుగా ఉండేదని, మద్రాస్‌లో రాయలసీమ వాళ్లు పెద్ద,పెద్ద స్టూడియోలు నిర్మించి సినిమాలకు ప్రాణం పోశారన్నారు. కళలకు పుట్టినిల్లు రాయలసీమ అని, సినిమాలకు ఎక్కువగా ఫైనాన్స్ చేస్తున్నది రాయలసీమ వాసులని తెలిపారు. సినిమా నిర్మాణం, చిత్రీకరణ ఇక్కడ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ ప్రాంతంలో సినిమా నిర్మాణం జరగడం లేదన్నారు. రాష్ట్ర విడిపోయాక కూడా సినిమా పరిశ్రమ హైదరాబాద్ లో ఉండిపోయిందన్నారు. ఇక్కడి వారికి ప్రోత్సహించడానికి సినిమా పరిశ్రమ ఏపీలో ఏర్పాటు చేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. నిబద్ధతతో ఈ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం, అనుమతులు కావాలన్నా మేము వారికి సహకరిస్తామని తెలిపారు. చాలా మంది నిర్మాతలు, దర్శకులు భారీ సినిమాలకు అలవాటు పడి 5 నుండి 6 సంవత్సరాలు సినిమాలు ఇస్తున్నారన్నారు. తద్వారా చిన్న సినిమాలు లేకుండా అయ్యాయి. చాలా మంది ఏదో ఒక వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. అందుకుగాను ప్రతి ఒక్కరికి అవకాశం ఉండేలా ఇక్కడ ఫిల్మ్ ఛాంబర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కర్నూలు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు బికె కరణ్, సలహా దారులు బివి రెడ్డి, బిల్డర్ కెజె రెడ్డి, కార్యదర్శి కెవి సుబ్బారెడ్డి, ఉప కార్యదర్శి కస్తూరి చంద్ర శేఖర్, పత్తిఓబులయ్య, మహ్మద్‌మియ్యా, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపక చైర్మన్ టిజి.వెంకటేష్

ఏకాగ్రతతో చదివితే విజయం సొంతం

అష్టావధాని డాక్టర్ బోరెల్లి హర్ష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే విజయం సొంతం అవుతుందని అస్టావధాని డాక్టర్ బోరెల్లి హర్ష అన్నారు. ఆదివారం పెద్దపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక సారథ్యంలో "విద్యార్థులు విజయం వైపు పయనిద్దాం "అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి అష్టావధాని డాక్టర్ బోరెల్లి హర్ష విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల విద్యా సంవత్సరం (అకాడమిక్ ఇయర్) ప్రారంభం నుంచే ఏకాగ్రతతో కష్టంతో కాకుండా, ఇష్టపడి చదివితే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బిడి.సుధీర్ రాజు మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మవద్దని, విజ్ఞాన శాస్త్రం పట్ల మంచి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అష్టావధాని డాక్టర్ హర్షను పాఠశాల ప్రధానోపాధ్యాయులు , వారి ఉపాధ్యాయ బృందం మెమెంటోతో సత్కరించి అభినందించారు. ధనుంజయ రెడ్డి, హేమ కుమార్, హబీబుల్లా ,హరిహరరావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా ఆదివారం నగరంలోని పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని హోమ్ ఆఫ్ హోప్ అనాథ ఆశ్రమంలో దాదాపు 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఇ కబీర్ బాషా మాట్లాడుతూ పిల్లల ముఖాల్లో ఆనందం చూడాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నానని తెలిపారు. తల్లిదండ్రులు ఉన్న పిల్లలకు అన్ని కాకున్నా కొన్ని బుక్స్ అయిన దొరుకుతాయని, తమకు ఎవ్వరు ఇవ్వరనే బాధలో ఉండే వారికి నా చేతనైన సహాయం చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. గత 15 ఏళ్లుగా ప్రతి ఏటా విద్యార్థులకు అందిస్తుమన్నారు. డిప్యూటీ సిఇ రాజేంద్రప్రసాద్, సూపరింటెండెంట్ కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఆచారి, అంజి, అనుముళ్ల తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేకు దస్తగిరికి గుర్తింపు

ప్రజాశక్తి-పత్తికొండ

కర్నూలు పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరిం చుకుని విధి నిర్వహణలో గుర్తింపు పొందిన పత్తికొండ జూనియర్ అసిస్టెంట్ ఎం.దస్తగిరి కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతులమీదుగా ఉత్తమ సేవా ప్రసంశా పత్రం అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డు గ్రహీతగా గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పలువురు నాయకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ నోరు అదుపులో పెట్టుకో

- బివి యువసేన సభ్యులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూర్ రూరల్

రెండు రోజుల క్రితం మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వరరెడ్డి ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా ఉండకూడదని తెలియజేస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని బివి యువసేన సభ్యులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సిఐపై దురుసుగా ప్రవర్తించి రాజకీయం చేశారన్నారు. ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డికి గడ్డాలు లేవని, మీసాలు లేవని నిందించి రాజకీయం చేసింది వారేనని తెలిపారు. ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించి దాడి చేసింది వైసిపి నాయకులు కాదా అని ప్రశ్నించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. సమావేశంలో బివి యువసేన సభ్యులు ఈ రంగస్వామి గౌడ్, దామా భీమేష్, ముల్లా జహీర్ అహ్మద్, బోడబండ సురేష్ చౌదరి, కలగట్ల నరసన్న గౌడ్, ముగితి భార్గవ్ యాదవ్, నాగలదిన్నె సుధీర్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను హత్య చేసిన వారిని క్షించాలి

- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, కోటి పరిహారం అందించాలి

- మదారి కురువ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూర్ రూరల్

కర్నూలు జిల్లా ఆలూరు మండలం ఆరికెర ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మదారి కురువ, మాదాసి కురువ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కె నాగరాజు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం కొన్ని రోజులుగా వివాదం జరిగిందని, రాజీనామా చేస్తానని చెప్పినా కూడా అంతలోనే ఇలాంటి దుర్మార్గమైన పని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఆధిపత్యపోరులో నిరుపేదను హత్య చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం తరపున ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రూ.కోటి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కురువలపై దాడులు జరగకుండా ఎస్సీ సర్టిఫికేట్లను ఇచ్చి కురువలకు రక్షణ కల్పించాలని కోరారు. మదారి కురువ, మదాసి కురువ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా కమిటి నాయకులు పాల్గొన్నారు.